# పార్టీ బలోపేతానికి సమన్వయంతో ప్రతి ఒక్కరూ పని చేయాలి




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 28 సెప్టెంబర్ 2026 పేజీలు : 8




# బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలేక్టర్ రాజర్షిషా

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమరయోధు డు, తెలంగాణ ఉద్యమ అగ్రగామి నేత స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్ కు ఆనుకుని ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 111 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమహనీయుని విగ్రహానికి, చిత్రపటానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చే సిన కలెక్టర్ ప్రజాప్రతినిధులు, బిసి, పద్మశాలి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం, బడుగు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవి తాంతం చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. పదవులు, అధికారాల కంటే ప్రజల హక్కులకే పెద్దపీట వేస్తూ ఆయన సాగించిన నిస్వార్థ ప్రజాసేవ, విలువలతో కూడిన రాజకీయ జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయక మని పేర్కొన్నారు.



# సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నాలుగో ఆదివారం జెండా వందనం



# నల్లమల్ల అడవిలో జంతువుల కంటే దారుణంగా చెంచుల బతుకులు



ఐదో షెడ్యూల్ అమలులో ఉన్న చట్టాలను కాల రాస్తున్న ఆటవిశాఖ అధికారులు

చెంచుల అస్తిత్వం కోసం పోరాటం చేస్తాం తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్

## అటకెక్కిన మున్సిపల్ కోఆప్షన్ పదవులు

ఎదురుచూస్తున్న ఖానాపూర్ ఆశావాదులు




ఖానాపూర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికలు జరిగి సరైన ఫోరం లేక మూడు నెలల పాటు మున్సిపల్ చైర్మన్ ఎన్నికనే జరక్కుండా వివిధ పార్టీల క్యాంపు రాజకీయాలతో ఆగిపోయింది ఎట్టకేలకు ఇటీవల బీజేపీ బిఆర్ఎస్ పొత్తులో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తయి నెలలు గడుస్తున్న మున్సిపాలిట్లో గల నాలుగుకొ ఆప్షన్ సభ్యుల ఎంపిక సైతం సుదీర్ఘంగా వాయిదా పడింది గత నెల క్రితం నోటిఫికేషన్ జారీ చేసి అర్హులైన వారు కౌన్సిలర్ పదవికి దరఖాస్తు చేసుకోవాలని నాలుగింటిలో సామాజిక సేవలో ఒకరికి ఒక మహిళ ఒక మైనార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాని ఇతర ప్రజాప్రతినిధులకు ఒకటి కేటాయించడం తో పాటు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి సైతం ఇందులో చోటునట్టు తెలుస్తోంది అయితే ఈ ఎంపిక పూర్తిగా పట్టణంలోని 12 మంది కౌన్సిలర్లు ఒకటై తమ తమ వ్యక్తులను ఎన్నుకోవాల్సి ఉంది అయితే పూర్తిస్థాయిలో అధికార కాంగ్రెస్ పార్టీకి గాని బిజెపి కి గాని బిఆర్ఎస్ కు గాని సరైన ఫోరం లేకపోవడంతో గతంలో బిజెపి బి ఆర్ఎస్ కలిపి చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక పూర్తి చేసుకున్నాను ప్రస్తుతం జరగనున్న కోప్షన్ మెంబర్లను కూడా కలుపుకూలుగా చేసుకుంటారా లేదా అన్న మీమాంసంలో ఉండడంతో కౌన్సిల్ పదవి ఆశిస్తున్న పలువురు ఆశావాహుల్లో నెలకొంది ఎన్నిక ఎప్పుడు జరుగుతుందో ఎలా జరుగుతుందో ఎవరిని వరుస్తుందో వేచి చూడాల్సిందే

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలె న్స్ మానిటరింగ్ కమిటి స భ్యుడిగా ఉపారపు సత్యరాజ్

నియామక పత్రం అందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి) ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యుడిగా గుడిహత్నూర్ మండ లానికి చెందిన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సామాజిక కార్యకర్త ఉపారపు సత్యరాజ్ నియమితుల య్యారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షిషా శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. రత్నసాన్ని వెల్ఫేర్ సొ సైటి ద్వారా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న సత్యరాజ్ని గుర్తిం చిన తెలంగాణ ప్రభుత్వం స్వచంధ సంస్థల విభాగంలో ఈ కమిటీలో సభ్యునిగా ని యమించినట్లు ఆయన తెలిపారు.ఎస్సీ ఎస్టీల (అట్రా సిటీల నిరోధక) చట్టం 198 9 ప్రకారం ఎస్సీ, ఎస్టీలపై నే రాలు, వివక్షను నిరోధించ డా నికి, బాధితులకు న్యా యం అందించడానికి ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. తనపై నమ్మకం ఉంచి కమిటి సభ్యుడిగా నియమించిన జి ల్లా కలెక్టర్ కి జిల్లా అర్డీవోకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకేసుల నమోదు పురోగతి బాధితులకు చెల్లించాల్సిన పరిహారం ఎస్సీ,ఎస్టీల చట్టాల గురించి అవగాహన కల్పించితనపై ఉంచిన బాధ్యత నిర్వహిస్తానని ఆయన అన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 27 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు, సంఘాల నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు.ఈ జయంతి వేడుకల్లో భాగంగా పలువురు సంఘాల నాయకులు మాట్లాడుతు, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, రాజకీయవేత్తగా, సామాజిక వేత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సేవలను అందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సమన్వయంతో ప్రతి ఒక్కరూ పని చేయాలి





డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్

ఇచ్చోడ మండల పీసీసీ ఎ గ్జిక్యూటివ్ కమిటీ సమావేశం



ఇచ్చోడ, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి) గ్రామస్థాయిలో పార్టీని మ రింత పటిష్టం చేసేందుకు కా ర్యకర్తలు సమన్వయంతో పని చేయాలని డిసిసి అధ్య క్షులు నరేష్ జాదవ్ పిలుపు నిచ్చారు.ఇచ్చోడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కా ర్యలయంలో ఇచ్చోడ మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి అ ధ్యక్షతన మండల పీసీసీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అ తిథులుగా ఆదిలాబాద్ డీ సీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ కమిటీ, ఎగ్జి క్యూటివ్ కమిటీ సభ్యు లు ముఖ్య అతిథులకు ఘ నంగా స్వాగతం పలికారు. మండల పీసీసీ కమిటీ, ఎగ్జి క్యూటివ్ కమిటీకి నూతనం గా ఎన్నికైన సభ్యులకు నా యకులు నియామక పత్రా లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతా నికి ప్రతి ఒక్కరూ సమన్వ యంతో పనిచేస్తూ, గ్రామస్థా యిలో కాంగ్రెస్ పార్టీ కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకె ళ్లాలని సూచించారు.డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ ఇచ్చోడ మండలంలో కాంగ్రె స్ పార్టీని మరింత బలోపే తం చేయడంలో పీసీసీ కమి టీ, ఎగ్జి క్యూటివ్ కమిటీ స భ్యుల పాత్ర ఎంతో కీలకమ ని అన్నారు. నూతనంగా ని యమితులైన సభ్యులు పా ర్టీ నాయకత్వంతో సమన్వ యం చేసుకుంటూ, గ్రామ స్థాయిలో కార్యకర్తలను కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతు న్న సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చే సే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం లభించే లా అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీ సీ సీ వైస్ ప్రెసిడెంట్ దీపక్ రా వు, సర్పంచుల సంఘం జి ల్లా అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి కొ మురం కోటేశ్వర్, బోథ్ ని యోజకవర్గ మైనార్టీ సెల్ అ ధ్యక్షులు ఎండీ ముస్తఫా, గు డిహత్నూర్ మండల కాం గ్రె స్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, ఆదిలాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ చారి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసి డెంట్ జైపాల్, ఇచ్చోడ మం డలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రె సిడెంట్ చోలే ప్రభాకర్,ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ కొత్తూరి లక్ష్మి, సిరిచెల్మ స ర్పంచ్ కాల రవి, కొకస్ మ న్నూర్ సర్పంచ్ యూసఫ్, మండల కాంగ్రెస్ పార్టీ నా యకులు, పీసీసీ కమిటీ స భ్యులు, ఎగ్జిక్యూటివ్ కమి టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేయాలి

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎంపీఆర్డీ) ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి)** వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు గుర్తించి వాటిని భర్తీ చేయాలని, జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎంపీ ఆర్డీ) నేతలు డిమాం డ్ చేశారు. ఈ మేరకు కలెక్ట రేట్‌లో అదనపు కలెక్టర్ కు ఒక వినతిపత్రం సమర్పించారు. 2027 జనాభా లెక్కల సేకరణలో 21 రకాల వికలాంగుల వివరాలు నమో దుచేయాలని ప్రధాన కార్య దర్శి ఆరిఫా బేగం కోరారు. జివో నెం 19 అమలు చేసేం దుకు వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు గుర్తించి భర్తీ చేయాలని, 2027 జనాభా లెక్కల సేకరణలో 21 రకాల వికలాంగుల వివరాలు న మోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పిఆర్డి) ఆదిలాబాద్ కమిటీ విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, భర్తీ చేసేందుకు 2026 ఆగష్టు 18 నాడు జివో 19 విడుదల చేసిందని, గత 14 సంవత్సరాలనుండి జిల్లాల్లో విక లాంగుల బ్యాక్‌లాగ్ పోస్టు లను భర్తీ చేయడం లేదని, జిల్లాలోని అనేక ప్రభు త్వ శాఖల్లో వికలాంగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నా రు. జిల్లాల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫి కేషన్ విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 20 27 జనాభా లెక్కల వివరాలు సేకరించాలని నిర్ణయం చేసిందని, 2016 వికలాంగుల హక్కుల చట్టం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని కానీ కేవలం 9 రకాల వైక ల్యాలు కలిగిన వారి వివరాలు మాత్రమేసేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఆటీజం, నిర్దిష్ట అభ్యాసన వైకల్యాలు, మరుగుజ్జుతనం కుష్టు వ్యాధి నయమైన వ్యక్తులు, చెవిటి, బ్లైండ్, బహుళ వై కల్యా లు వంటి వారిని లెక్కించడం లేదని, అన్ని రకాల రక్త సంబంధిత రుగ్మతలను ఒకే వర్గంగా లెక్కించాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని అన్నారు. వికలాంగుల వివరాలు సమగ్రంగా సేకరిం చకుంటే విద్యా, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ, పునరావా సం, సామాజిక భద్రతతో పాటు వికలాంగులు పొందే అన్ని రకాల సౌకర్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, దీని వలన వికలాంగుల జనాభా తగ్గడానికి అవకాశం ఉందని, దీని ప్రభావం వికలాంగుల సంక్షేమంపై పడుతుందని పేర్కొన్నారు. 21 రకాల వికలాంగుల వివరాలు సేకరించే విదంగా చర్య లు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీ ఆర్ డి జిల్లా కమిటీ సభ్యులు పోచ్చన్న, ప్రియాంక, అనసూయ, రాదా, ఆస్మా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ మంజుల, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు పి.రాధ, గంగా సాగర్, కే. అశన్న, బాబురావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నాలుగో ఆదివారం జెండా వందనం





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ విభాగం ఆధ్వర్యం లో నాలుగో ఆదివారం నిర్వ హించే జెండా వందనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాకు వంద నం సమర్పించారు. ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడు తూ, కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో సేవాదళ్‌కు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. దేశస్వాతంత్ర్య ఉద్యమం నుంచి సేవాదళ్ ప్రజల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రతి నెల నాలుగో ఆదివారం సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జెండా వందనం కార్యక్రమం జాతీయ భావాలను, దేశభక్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు దోహదపడు తుందని పేర్కొన్నారు. జా తీయ జెండా పట్ల గౌరవం, రాజ్యాంగ విలువలు, ప్రజా స్వామ్య స్ఫూర్తి వంటి అంశాల ను ప్రతి ఒక్కరిలో పెంపొందించాల్సిన అవసరం ఉందని డా. నరేష్ జాదవ్ అన్నారు. సేవాదళ్ కార్యక ర్తలు ప్రజలకు మరింత చేరువై, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతీరామ్, జనరల్ సెక్రెటరీ అఫ్సర్ ఖాన్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ టిపిసిసి జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీ వరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబిసి విభాగం అధ్యక్షులు అం బ కంటి అశోక్, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి బెజ్జం కి అనిల్ కుమార్, జిల్లా కాం గ్రెస్ పార్టీ కార్యాలయ ఇన్ చార్జి గౌలి సంజీవ్ కుమార్, ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, జి ల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్య క్షులు పరమేశ్వర్, జిల్లా కాం గ్రెస్ మహిళా విభాగం అధ్య క్షురాలు అన్నపూర్ణ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బండి దేవిదాస్ చారి, ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రె స్ అధ్యక్షులు షేక్ నాహీద్, గుడి హత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షు లు దౌలత్ రావు, ప ట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రాల రాహుల్ తదితర జిల్లా కాంగ్రెస్ కమిటీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ కార్య కర్తలు, పార్టీ శ్రేణులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌ను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం



**నేరడిగొండ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న భారతీయ జనతా పార్టీ నేరడిగొండ మండల అధ్యక్షుడు ఆకుల రాజశేఖర్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ఆరోగ్య పరిస్థితిని, శస్త్రచికిత్స అనంతరం అందుతున్న వైద్య సేవలను ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.రాజశేఖర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి ప్రజా సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని బ్రహ్మానందం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బజార్‌హత్నూర్ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, ఇచ్చోడ మండల అధ్యక్షుడు రమేష్, గూడిహత్నూర్ మాజీ ఎంపీపీ భరత్, నాయకులు కేంద్రె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ధర్నాను విజయవంతం చేయాలి: ఆడే గజేందర్



**నేరడిగొండ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలకు నిరసనగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారూ ఈ సందర్భంగా ఈ రోజు ఉదయం 10 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ తెలిపారు ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# కొత్త టెండర్లు ఖరారయ్యే వరకు రిమ్స్,సూపర్ స్పెషాలిటీ కార్మికులకు వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించే బాధ్యతను కలెక్టర్ కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు ఏఐటియుసి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్య క్షులు సిర్ర దేవేందర్ వినతి**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి)** కుక్క టెండర్లు ఖరారు అయ్యేవరకు రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్మికుల వేతనాలు, ఫిఎఫ్, ఈ ఎ స్ ఐ చెల్లించే బాధ్యతను కలెక్టర్ కొనసాగించాలని ఏ ఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిర్రా దేవేందర్ విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యాలయంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నల్ల శివన్న అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏఐటియుసి జిల్లా ప్రధా న కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు తదితర కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై సమావేశంలో విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా సిర్ర దేవేందర్ మాట్లాడుతూ, సుమారు 15 నెలల క్రితం రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్ట్ ఏజెన్సీగా ఉన్న కృష్ణ కన్స్ట్రక్షన్స్ ఏజె న్సీని కొన్ని కారణాల వల్ల జిల్లా కలెక్టర్ రాజర్షి షా రద్దు చేశారని తెలిపారు. సాధారణంగా ఎల్-1 టెండర్ ఏజెన్సీని తొలగించినప్పుడు ఎల్-2 లేదా ఎల్-3 ఏజెన్సీ కి టెండర్ అప్పగించాల్సి ఉంటుందని, అయితే గతంలో ఎల్-2 ఏజెన్సీ కార్మికులకు చెల్లించాల్సిన సుమారు ఆరు నెలల బకాయి వేతనాలను చెల్లించకుండా కార్మికులకు నష్టం కలిగిం చిందని తెలిపారు.ఈ విషయాన్ని ఏఐటియుసి సంఘం తరపున జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, కార్మికులు నష్టపోకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసు కున్నారని సిర్ర దేవేందర్ పే ర్కొన్నారు. అప్పటి నుంచి రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆ సుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ తదితర కార్మికులకు మెప్మా ద్వారా వేతనాలు, పి ఎఫ్--ఈఎస్ఐ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ ని బంధనల ప్రకారం కాంట్రాక్ట్ ఏజెన్సీలను నిర్దిష్ట కాలవ్య వధిలో టెండర్లకు పిలవాల్సి ఉంటుందని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఉద్యో గుల మాదిరిగా ప్రతి నెల ఒకటో తేదీలోపు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీ సుకుంటామని ప్రకటించిందని సిర్ర దేవేందర్ గుర్తుచేశారు.అయితే గత 15--20 రో జులుగా రిమ్స్‌లో కొత్త కాంట్రాక్టర్ వచ్చారని, ఇకపై వారే కార్మికులకు వేతనాలు చెల్లిస్తారని కొంతమంది కార్మికులకు సమాచారం ఇస్తూ వారి బయోడేటాలను సేక రిస్తున్నారని తెలిపారు. కొత్త కాంట్రాక్టర్‌గా చెబుతున్న వా రు కార్మికులకు కేవలం రూ. 11,000 వేతనం, పిఎఫ్ -- ఈ ఎస్ ఐ కోసం సుమారు రూ.800 నుంచి రూ.1,000 వరకు చెల్లిస్తామని చెబుతు న్నట్లు కార్మికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపా రు.ఇలాంటి పరిస్థితి కార్మికుల హక్కులు, వేతనాలు, పి ఎఫ్--ఈ ఎస్ఐ ప్రయోజ నా లకు నష్టం కలిగించే అవకాశం ఉందని సిర్ర దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా వెంటనే స్పందించి, ప్రభుత్వం కొత్త టెండర్లు పిలిచి కాంట్రాక్ట్ ఏజెన్సీని అధికారికంగా ఖరారు చేసే వరకు ప్రస్తుతం కొనసాగుతున్న విధంగానే రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆ సుపత్రుల కార్మికులకు వేతనాలు, పిఎఫ్--ఈఎస్ఐ చె ల్లించే బాధ్యతను జిల్లా కలె క్టరే కొనసాగించాలని ఆయ న మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కా ర్మికులకు ప్రతి నెల ఒకటో తేదీలోపు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల ప్రయోజనాలను కాపాడకుండా కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగిస్తే, ఏ ఐ టి యుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడ బోమని సిర్ర దేవేందర్ హె చ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎండి ముజీబ్, జిల్లా సహాయ కార్యదర్శి కన్నల లక్ష్మి, రిమ్స్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు జి. సంగీత, ఎండికాసిం, జిల్లా నాయకులు ఇర్ఫాన్ ఖాన్, నరసమ్మ, ఎస్ కె అమీర్, అవైస్, పద్మ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య కొండాల క్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి)**తెలంగాణ సామాజిక చైతన్య ప్రదాత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ111వ జయంతి వేడుకలను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయ కులు ఘణంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూ జీ విగ్రహం వద్దకు జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు “లక్ష్మణ్ బాపూజీ అమర్ రహే... అమర్ రహే” అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతంమా రుమోగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ కొండాలక్ష్మణ్ బాపూజీ లౌకికవాదానికి, ని బద్ధతకు నిలువెత్తు రూపమని కొనియాడారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్య మాల్లో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని గుర్తుచేశారు. బహుజనుల, చేనేత కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు ఆదర్శనీయమని చెప్పారు. బాపూజీ ఆశయాలను, ఆకాంక్షలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, ఆయన చూపిన బా టలో నడుస్తూ తెలంగాణ సమాజ ప్రగతికి తోడ్పడాలని డాక్టర్ నరేష్ జాదవ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు అదిలాబాద్ పద్మశా ణ్డలి సంఘం నాయకురాలు జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ కట్ల ఆశమ్మ ,ఆదిలాబాద్ మార్కె ట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ టిపిపిసి జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి బోజ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసి విభాగం అధ్యక్షుడు అంబకంటి అశోక్, జిల్లా కాంగ్రెస్ ఆర్గ నై జేషన్ ఇంచార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజర్ పాషా, ఎస్సీ సెల్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పరమే శ్వర్,జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్న పూర్ణ, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ బండి దేవిదాస్ చారి, ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ నాహీద్, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దౌలత్రావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చంద్రాల రాహుల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

# కనకాపూర్,ఖానాపూర్ ఆసుపత్రులసీజ్ , నిబంధనలు పాటించని లేబరేటరీల పై కఠిన చర్యలు"

డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్



కార్యక్రమం నిర్వాహణాధికారి డాక్టర్ సౌమ్య ,డిప్యూటీ జిల్లా విస్తరణ మీడియా అధికారి బారె రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఆది వారం జరిగిన డిఎం హెచ్ ఓ రాజేందర్ చర్యల పట్ల జిల్లాలో గల ప్రైవేట్ ఆస్పత్రులు నర్సింగ్ హోమ్లు నిర్వాహకుల్లో భయాందోళనలను రేపాయి

ఖానాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)నిర్మల్ జిల్లాలోని ఆసుపత్రులు, క్లినిక్లు, లేబరేటరీలు, డయాగ్నస్టిక్ సెంటర్లు తదితర వైద్య సంస్థలు సంబంధిత చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు.జిల్లాలోని పలు ఆసుపత్రులు, క్లినిక్లు, లేబరేటరీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీసాయి క్లినిక్, కనకాపూర్ విజయలక్ష్మి క్లినిక్, ఖానాపూర్లను చట్టపరమైన నిబంధనల ప్రకారం సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయుర్వేద, హోమియోపతి, యునాని, ఇతర ఆయుష్ వైద్య సంస్థలు, దంత ఆసుపత్రులు, క్లినిక్లు, ఆసుపత్రులు, లేబరేటరీలు సంబంధిత నిబంధనల ప్రకారం అవసరమైన రిజిస్ట్రేషన్ పొందిన తర్వాతే సేవలు నిర్వహించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా లేదా నిబంధనలను ఉల్లంఘిస్తూ వైద్య సేవలు నిర్వహించే సంస్థలపై చట్టప్రకారం నోటీసులు, సీజ్ ఇతర కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి ఆసుపత్రిలో సర్వీస్ చార్జెస్ గురించి రిసెప్షన్ ఏరియాలో విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందేలా జిల్లాలో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్. హెచ్ .ఎన్

# బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి) స్వాతంత్ర్య సమరయోధు డు, తెలంగాణ ఉద్యమ అగ్రగామి నేత స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్ కు ఆనుకుని ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 111 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమహనీయుని విగ్రహానికి, చిత్రపటానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చే సిన కలెక్టర్ ప్రజాప్రతినిధులు, బిసి, పద్మశాలి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం, బడుగు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవి తాంతం చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. పదవులు, అధికారాల కంటే ప్రజల హక్కులకే పెద్దపీట వేస్తూ ఆయన సాగించిన నిస్వార్థ ప్రజాసేవ, విలువలతో కూడిన రాజకీయ జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయక మని పేర్కొన్నారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన చారిత్రక పాత్ర, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సా మాజిక సమానత్వం కోసం ఆయన పడిన తపన మరు వలేనివని అన్నారు. యువత, కుల సంఘాలు అంద రూ కలిసి పెద్ద ఎత్తున జయంతి కార్యక్రమాల్లో పా ల్గొనాలని, మహనీయుల జీవిత చరిత్రను ప్రతి ఒక్క రికీ చేరువ చేసేందుకు మ హనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిం చుకున్నామన్నారు.ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ, ఐక్యమ త్యంతో ఏదైనా సాధ్యమని, వచ్చే సంవత్సరం బాపూజీ జయంతి పెద్ద ఎత్తున నిర్వహించుకు నే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నా రు. ప్రతి ఒక్కరు బాపూజీ ఆశయాల సాధన కు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమీకృత కలెక్టరే ట్ భవనం, విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ క మిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధి కారి సోనియా, బిసి, పద్మశాలి, వివిధ సంఘాల ప్రతిని ధులు దత్తు, సత్యనారాయ ణ, రమేష్, రవీందర్, ఉష్న్న, ఆడెల్లు, ఆశమ్మ, పలువురు అధికారులు సిబ్బంది, పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొ న్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి

బైపాస్ చౌరస్తాలో విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తాం

టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి



మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ జాతిపిత శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం మంచిర్యాల ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మోతిరామ్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఎప్పటికీ మరువకూడదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో ఆయన చురుకుగా పాల్గొని అందించిన ఉద్యమ స్ఫూర్తిని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మంచిర్యాల బైపాస్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని గడియారం శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు శ్రీమతి కేజీయా రాణి, సత్యనారాయణ, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంకుసాపూర్లో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలం లోని అంకుసాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 21 మంది జనరల్ సభ్యులతో పాటు బీసీ వర్గం నుంచి 11 మంది, ఎస్సీ వర్గం నుంచి 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మురళి, గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు టేకం గంగారం, ఉపసర్పంచ్ దుర్గం లక్ష్మి, ఎస్సీ జనరల్ సెక్రటరీ దుర్గం రాజేశ్వర్, మండల జనరల్ సెక్రటరీ మద్రి బాలు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# త్వరలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీలు

## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్

## ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం త్వరలో మండల యూత్ కమిటీలు ఖరారు చేయను న్నట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్ తెలి పారు. జిల్లా కాంగ్రెస్ కార్యా లయంలో ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యా ప్తంగా త్వరలోనే యూత్ కాంగ్రెస్ మండల కమిటీల ను ఏర్పాటు చేయనున్నట్లు నాయకులు ప్రకటించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్ మాట్లా డుతూ,పార్టీ బలోపేతానికి యువత కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు, ఇంచార్జ్లు చొరవ తీసుకుని యూత్ కాంగ్రె స్ మండల అధ్యక్షులకు ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కల్పించేలా చూడాలని కోరనున్నట్లు తె లిపారు.యూత్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత న్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కమిటీల పు నర్వ్యవస్థీకరణ ఉంటుందని పేర్కొన్నారు.బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు బద్దం పోత రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకె ళ్లడంలో యువత ముందుం డాలని, బోథ్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి



ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తామని చెప్పా రు.ఆదిలాబాద్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు నావెద్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల యువతను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేప డతామని, నియోజకవర్గ పరిధిలో యూత్ కాంగ్రెస్ బ లాన్ని మరింత పెంచుతామని వివరించారు.ఈ సమావే శంలో ప్రధాన కార్యదర్శులు వేముల నాగరాజు, అశోక్, బోథ్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనీష్ గుడాల, శ్రీకర్ గౌడ్, ముశ్రాన్ అహ్మద్,సాయి కిరణ్, మహేష్, విష్ణు కరాడ్, వివిధ మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నా రు.

# 15వ డివిజన్ సమస్యలపై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు వినతి



**మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌కు చెందిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోనే సంజీవ్ రావుతో పాటు డివిజన్ ప్రజలు ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కార్పొరేటర్ పెంట రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

**వారానికి ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలి**

**సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు బ్యాంకు ఉద్యోగుల సమ్మె**

**సమ్మెకు ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా సమితి సంపూర్ణ మద్దతు**

**మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు బ్యాంకు ఉద్యోగులు చేపట్టనున్న సమ్మెకు ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా సమితి ఆదివారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు చాలాకాలంగా వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. పని గంటలు పెరుగుతున్నప్పటికీ నిరంతర లక్ష్యాల ఒత్తిడి కారణంగా ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్యం, కుటుంబ జీవితం, పని--జీవిత సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని ఐదు రోజుల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రభుత్వ రంగ బ్యాంకులపై ప్రభావం చూపుతున్నాయని, బ్యాంకింగ్ రంగంలో చేపడుతున్న సంస్కరణలు కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా సమితి విమర్శించింది. ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయడంతో పాటు ప్రజల ప్రయోజనాలను, ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు . బ్యాంకుల్లో సిబ్బంది కొరతను నివారించి, ఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించాలని, అధిక లక్ష్యాల పేరుతో ఉద్యోగులను



మానసిక ఒత్తిడికి గురిచేయడం నిలిపివేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా ఏఐటీయూసీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు . సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో జరిగే మూడు రోజుల బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు కార్మికవర్గం మద్దతుగా నిలవాలని ఏఐటీయూసీ పిలుపునిచ్చామని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు

# అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి

**మహిళలకు చదువుపై అవగాహన కల్పించిన సర్పంచ్**

**చదువుకు వయసు అడ్డంకి కాదు**

**ఓపెన్ విద్యతో మహిళలు ఉన్నతంగా ఎదగాలి**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, విద్యతోనే జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చని సర్పంచ్ టేకం గంగారాం అన్నారు. అంకుసాపూర్ గ్రామంలో మహిళా సంఘ సభ్యులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుకు వయసు అడ్డంకి కాదని, ఏడో తరగతి ఉత్తీర్ణులైన వారు ఓపెన్ పదో తరగతి, పదో తరగతి పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి మహిళ విద్యను కొనసాగించి సాధికారత సాధించాలని సూచించారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ దుర్గం లక్ష్మి, వీఓ ప్రెసిడెంట్ దుర్గం మనిషా, వీఓఏ మహేశ్వరి, మహిళా సంఘ సభ్యులు దుర్గం సుందరి, దుర్గం తార, వడ్లూరి కళావతి, జాడి శ్రీవాణి, దుర్గం కౌసల్య, మాన్కారి లక్ష్మి, దుర్గం భారతి, మాతంగి నిర్మల, దుర్గం సులోచన తదితరులు పాల్గొన్నారు.

# పితృ పక్షాలు.. పూర్వీకులను స్మరించే ఆచారం

**పూర్వీకుల పట్ల కృతజ్ఞత.. జీవించి ఉన్న తల్లిదండ్రుల పట్ల బాధ్యతే నిజమైన పితృభక్తి**

**మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** భారతీయ సంస్కృతిలో పితృ పక్షాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. భాద్రపద మాసంలోని కృష్ణ పక్షాన్ని సాధారణంగా పితృ పక్షం లేదా మహాలయ పక్షంగా పరిగణిస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 27, ఆదివారం నుంచి పితృ పక్షాలు ప్రారంభమయ్యాయి. ఈ కాలంలో మరణించిన తల్లిదండ్రులు, తాతముత్తాతలు, ఇతర పూర్వీకులను స్మరించుకుంటూ తర్పణాలు, పిండప్రదానాలు, శ్రాద్ధకర్మలు నిర్వహించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అయితే పితృ పక్షం కేవలం ఒక మతపరమైన ఆచారం మాత్రమే కాదని, తమ ఉనికికి కారణమైన పూర్వీకుల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేసే గొప్ప సంస్కృతి అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. హిందూ ధర్మగ్రంథాల్లో పితృదేవతలకు విశిష్టమైన స్థానం కల్పించారు. గరుడ పురాణం, మత్స్య పురాణం, అగ్ని పురాణం, వాయు పురాణం వంటి గ్రంథాల్లో శ్రాద్ధం, తర్పణం, పితృకర్మలకు సంబంధించిన విషయాలు ప్రస్తావించబడ్డాయి.

**పితృకర్మల్లో ధర్మం.. కృతజ్ఞత**

గరుడ పురాణంలో మరణానంతర జీవితం, పితృకర్మలు, శ్రాద్ధ విధానాల గురించి విస్తృతంగా వివరించినట్లు ధార్మిక సంప్రదాయాలు చెబుతున్నాయి. మరణించిన వారి పట్ల కుటుంబ సభ్యులు నిర్వహించే కర్మలను వారి ఆత్మశాంతికి సంబంధించిన ధార్మిక సంప్రదాయంగా భావిస్తారు. అయితే వీటిని కేవలం భయంతో కాకుండా ధర్మం, కర్తవ్యబోధ, పూర్వీకుల పట్ల గౌరవంతో చూడాలనే భావనకు ప్రాధాన్యత ఉంది. పితృ పక్షానికి సంబంధించిన ప్రసిద్ధ కథల్లో మహాభారతంలోని కర్ణుడి కథ ఒకటి. కర్ణుడు జీవితకాలంలో విస్తారంగా దానధర్మాలు చేసినప్పటికీ, పూర్వీకుల కోసం అన్నదానం లేదా పిండప్రదానం చేయలేదనే కథనం పురాణ సంప్రదాయంలో కనిపిస్తుంది. మరణానంతరం పితృలోకానికి చేరినప్పుడు తనకు ఆహారంగా బంగారం లభించిందని, దానికి కారణం తెలుసుకున్న కర్ణుడికి పూర్వీకుల కోసం అన్నదానం చేయాల్సిన ప్రాధాన్యత అర్థమైందని కథ చెబుతుంది. తరువాత కర్ణుడికి భూమిపైకి వచ్చి పూర్వీకుల కోసం శ్రాద్ధం, దానం చేసే అవకాశం లభించిందని పురాణ సంప్రదాయం చెబుతుంది. ఈ కథలోని ప్రధాన సందేశం సంపదను దానం చేయడం మాత్రమే కాకుండా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, పూర్వీకులను స్మరించడం కూడా ధర్మంలో భాగమే అన్నది.

**తల్లిదండ్రుల పట్ల బాధ్యతే నిజమైన పితృభక్తి**

రామాయణ సంప్రదాయంలోనూ దశరథ మహారాజు మరణానంతరం శ్రీరాముడు, లక్ష్మణుడు, భరతుడు తదితరులు నిర్వహించిన అంత్యక్రియలు, పితృకర్మలకు ప్రాధాన్యత కనిపిస్తుంది. పుత్రధర్మం, తల్లిదండ్రుల పట్ల బాధ్యత, పూర్వీకుల పట్ల గౌరవం వంటి విలువలు భారతీయ ఇతిహాసాల్లో పదేపదే ప్రతిఫలిస్తాయి. అందువల్ల పితృ పక్షం మనకు చెప్పే సందేశం కేవలం మరణించినవారిని స్మరించుకోవడం మాత్రమే కాదు. తల్లిదండ్రులు జీవించి ఉన్నప్పుడే వారి పట్ల మన బాధ్యతలను నిర్వర్తించాలనే విలువను కూడా గుర్తుచేస్తుంది. 'తర్పణం' అనే పదానికి తృప్తిపరచడం, సంతృప్తి కలిగించడం అనే భావం ఉంది. నీటిని సమర్పిస్తూ పూర్వీకులను స్మరించడం వెనుక ఆధ్యాత్మిక విశ్వాసాలు భిన్నంగా ఉన్నప్పటికీ, గత తరాలను మర్చిపోకూడదనే భావన ఇందులో ప్రధానంగా కనిపిస్తుంది.

**ఆర్భాటం కంటే అన్నదానం.. సేవా కార్యక్రమాలే మేలు**

కాలం మారుతున్న కొద్దీ కొన్ని ఆచారాలు ఆర్భాటంగా మారుతున్నాయని, పూర్వీకుల పేరుతో అధిక ఖర్చులు చేయడం కంటే పేదలకు అన్నదానం చేయడం, వృద్ధులకు సహాయం చేయడం, అనాథలకు చేయూతనివ్వడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానవతా విలువలను పెంపొందించవచ్చని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల సమాజంలో దానగుణం, సేవాభావం పెంపొందుతాయన్నారు. పితృ పక్షంలో పూర్వీకుల చిత్రాలకు పూలు వేసి నివాళులు అర్పిస్తూ, అదే సమయంలో జీవించి ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని చెబుతున్నారు. వృద్ధ తల్లిదండ్రుల ఆరోగ్యం, అవసరాలు, ఆత్మగౌరవం, భావోద్వేగాలను గౌరవించడం, వారికి అండగా నిలవడం నిజమైన పితృభక్తికి నిదర్శనమన్నారు. పురాణాలు, ఇతిహాసాలు పితృకర్మలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించినప్పటికీ, వాటి వెనుక ఉన్న మానవీయ సందేశం నేటికీ ప్రాసంగికమేనని విశ్లేషకులు ఏ. వేణుమాధవ్ తెలిపారు. మన మూలాలను మర్చిపోకూడదని, తల్లిదండ్రులను గౌరవించాలని, వృద్ధులను ఆదుకోవాలని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, అవసరమైన వారికి సహాయం చేయాలని, కుటుంబ విలువలను తదుపరి తరాలకు అందించాలని ఆయన సూచించారు.



# గణపతి నిమజ్జన స్వాగత ఉత్సవం అంగరంగ వైభవంగా విజయవంతం

**జై శ్రీరామ్.. జై గణేశ్ నినాదాలతో మార్మోగిన హనుమాన్ చౌరస్తా**

**సహకరించిన ప్రతి ఒక్కరికీ హిందూ ఉత్సవ సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు**

**మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన గణపతి నవరాత్రుల నిమజ్జన స్వాగత ఉత్సవం అంగరంగ వైభవంగా, విజయవంతంగా జరిగింది. సనాతన హైందవ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. హనుమాన్ చౌరస్తా పరిసర ప్రాంతం జై శ్రీరామ్.. జై గణేశ్ నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా మందమర్రి కామాఖ్య ఆలయ నిర్వాహకులు భవాని సతీష్, అఘోరీ రఘు గురుస్వామి మాట్లాడుతూ హిందువులంతా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు కేవలం పండుగ మాత్రమే కాదని, హిందూ సమైక్యతకు, ధర్మ జాగరణకు ప్రతీక అని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. గతంలో ముఖరం చౌరస్తాలో స్థలం చిన్నగా ఉండటం, ప్రస్తుతం మంచిర్యాల పట్టణ మార్కెట్ అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో హిందూ ఉత్సవ సమితి చేసిన విజ్ఞప్తిని మన్నించి ఐబీ హనుమాన్ చౌరస్తా వద్ద విశాలమైన ప్రదేశంలో ఉత్సవ ఏర్పాట్లకు సహకరించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు హిందూ ఉత్సవ సమితి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. హిందూ ఉత్సవ సమితి తొలిసారిగా ప్రదేశాన్ని మార్చి ఐబీ హనుమాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గణనాథుల ఆహ్వాన వేదికకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వందలాది మంది భక్తులు జై శ్రీరామ్.. జై గణేశ్ అంటూ చేసిన జయజయధ్వానాలతో హనుమాన్ చౌరస్తా పరిసర ప్రాంతం హిందూ చైతన్యంతో మార్మోగిపోయింది. విశాలమైన ప్రదేశంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవం జరగడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారఇ తెలిపారు . ఈ సందర్భంగా 150కు పైగా గణపతి విగ్రహాలకు హిందూ ఉత్సవ సమితి ఘన స్వాగతం పలికి, కొబ్బరికాయ కొట్టి నిమజ్జనానికి సాగనంపిందని, ప్రతి సంవత్సరం హనుమాన్ చౌరస్తాలోనే స్వాగత ఉత్సవాన్ని నిర్వహించాలని 150కు పైగా వినాయక విగ్రహాల నిర్వాహకుల నుంచి విశేష స్పందన లభించిందని, పట్టణ ప్రజలు కూడా ప్రతి ఏటా ఐబీ హనుమాన్ చౌరస్తాలోనే స్వాగత వేదిక ఏర్పాటు చేయాలని కోరుతున్నారని తెలిపారు . దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రతి సంవత్సరం హనుమాన్ చౌరస్తాలో గణపతి నిమజ్జన స్వాగత ఉత్సవం నిర్వహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు కోరారు. ఈ ఉత్సవం ఇంతటి ఘనంగా విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి శాఖకు హిందూ ఉత్సవ సమితి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలని, ముఖ్యంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కార్యవర్గానికి, కమిషనర్‌కు కృతజ్ఞతలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి శాంతిభద్రతలను కాపాడిన పోలీసు అధికారులు, సిబ్బందికి, నిరంతర విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి కూడా ధన్యవాదాలని, అదేవిధంగా అప్రమత్తంగా సేవలందించిన అగ్నిమాపక దళ అధికారులు, సిబ్బందికి, అహోరాత్రులు శ్రమించి పరిసరాలను పరిశుభ్రంగా




ఉంచిన పారిశుద్ధ్య కార్మికులకు హిందూ ఉత్సవ సమితి ప్రత్యేక వందనాలు తెలిపింది. ఈ ధార్మిక కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా మిత్రులకు, సనాతన హైందవ ధర్మాన్ని నిలబెట్టేందుకు ఆర్థికంగా, హార్దికంగా సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .అందరి సమిష్టి కృషి, సహకారంతో గణపతి నిమజ్జన స్వాగత ఉత్సవం సనాతన హైందవ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా విజయవంతమైందని హిందూ ఉత్సవ సమితి పేర్కొంది. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజల సహకారంతో ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు డేగ రవీందర్, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్, కోశాధికారి ముత్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు ఇరుకుల్ల సూర్యనారాయణ, జూపక సుదీర్, రామగిరి శ్రీనివాస్, సలహాదారులు కర్రె లచ్చన్న, తాళ్ల యాదిరెడ్డి, కార్యదర్శి కొండ కార్తీక్, బోనగిరి ప్రసన్న, అరుణ్ కుమార్, శ్రావణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## ఈ నెల 30న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

**మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మంచిర్యాల జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ అధ్యక్షులు మంచర్ల సదానందం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మహాధర్నాకు సంబంధించిన కార్యాచరణపై చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాధర్నాకు మంచిర్యాల జిల్లా నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా



అధ్యక్షులు ఎదునూరి రమేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ముఖ్య సలహాదారు జంగపెల్లి రామస్వామి, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు గొడిసెల సురేందర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మందమర్రి మండల అధ్యక్షులు మేడి రాజు, జేఏసీ నాయకులు నగునూరి సారయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉద్యమించాలని నాయకులు కోరారు. విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా కదులుదాం.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం గళమెత్తుదాం అని పిలుపునిచ్చారు.

# "ఉల్లాస్" పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన వయోజన విద్యా శాఖ రాష్ట్ర సంచాలకులు

**జన్నారం,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి)** ఎన్ఐఎల్పి-ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అక్షర కేంద్రాల్లో చదువు నేర్చుకుంటున్న వయోజనులకు జన్నారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి. ఎన్ ఐ ఓ ఎస్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రాన్ని వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, మంచిర్యాల జిల్లాను వంద శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాశాఖ ప్రాజెక్టు అధికారి ఎం.



శ్రీనివాస్, సుమన్, ఏపిఎం లలిత కుమారి,సిసి విజయలక్ష్మి, వివో అధ్యక్షురాలు విజయ శారద, వివోఏ లు రవీందర్, భాగ్య, జ్యోతి, శాంతి, శ్వేత, విజయ, అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి.

**బెజ్జూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**ద మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నేత స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు సామల తిరుపతి మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి లో 1915 సెప్టెంబర్ 27న జన్మించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాటం చేశారన్నారు. బడుగు బలహీన



వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు. 2012 సెప్టెంబర్ 21న హైదరాబాదులో మరణించడం జరిగిందని ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ,ప్రధాన కార్యదర్శి కనుకుట్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు కనుకుట్ల శ్రీనివాస్, పరుస గణేష్ ,పర్స రమేష్ అవధూత ఓంప్రకాష్ ,భోగ విలాస్ ,శ్రీరామ భాస్కర్, అభిమానులు జిల్లాల సుధాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ ,పేదం విట్టయ్య, బెణికి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ఆయన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకం**

**జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్**



**మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజా నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యలు, హక్కులు, అభివృద్ధి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమనికొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ఆయన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకం జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్

# పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా రథసారథిగా ఐదవ సారి కొమ్ము కృష్ణ కుమార్

**తిరుగులేని నాయకత్వానికి పట్టాభిషేకం.**

**పి ఆర్ టి యు తోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం**

**రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి**



**ఆదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి)** పీఆర్టీయూటీఎస్ ఆదిలాబాద్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము కృష్ణ కుమార్ ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా సురుకుంటి వినోద్ రెడ్డి గెలుపొందారు. వినోద్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి కొడిమెల మధుసూదన్ రెడ్డిపై 62 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ ఎన్నికలకు నిర్మల్ జిల్లా పీఆర్టీయూ టీఎస్ అధ్యక్షుడు బి. రమణ రావు, ప్రధాన కార్యదర్శి నరేంద్ర బాబు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 1న జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరో రెండు డీఏలు ప్రకటించేలా చూస్తామని హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు, పీఆర్సీ సాధనపై స్పందిస్తూ.. మూడు నెలల్లో సీపీఎస్ సమస్యను కొలిక్కి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని, త్వరలోనే పీఆర్సీ సాధనకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయంరాని పక్షంలో ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఉద్యమించడానికి సైతం వెనుకాడబోమని స్పష్టం చేశారు.

# కోల్ ఇండియా , సింగరేణి బొగ్గు పింఛన్‌దారులకు ముఖ్య మాచారం

**బొగ్గు పింఛన్‌దారుల సమస్యలపై సీఎంపీఎఫ్ కీలక సమాధానం**

**కనీస పింఛన్ పెంపుపై పరిశీలన.. 41,990 మంది పింఛన్‌దారుల కేసుల పరిష్కారానికి చర్యలు**

**14,188 కుటుంబ పింఛన్ కేసుల్లో 7,580 మందికి చెల్లింపులు.. పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి చర్యలు**

**మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** బొగ్గు గనుల పింఛన్ దారులకు సంబంధించిన వివిధ సమస్యలు, డిమాండ్లపై బొగ్గు గనుల భవిష్య నిధి సంస్థ (సీఎంపీఎఫ్) ఎట్టకేలకు స్పందించింది. పింఛన్‌దారుల సమస్యలపై అఖిల భారత కోల్ పెన్షనర్స్ మహాసంఘం తరపున సెప్టెంబర్ 9న పంపిన లేఖకు సీఎంపీఎఫ్ కమిషనర్ కార్యాలయం సెప్టెంబర్ 24న సమాధానం ఇచ్చింది. పలు సమస్యలపై వివరణ పూర్వక సమాధానం ఇచ్చారు పింఛన్‌దారుల కనీస పింఛన్, పెండింగ్ పింఛన్ కేసులు, కుటుంబ పింఛన్లు, పింఛన్ పునఃసమీక్ష, యాక్చురియల్ లోటు, ఆన్‌లైన్ సేవలు తదితర అంశాలపై సంస్థ తన వైఖరిని వెల్లడించింది.

**కనీస పింఛన్ పెంపుపై పరిశీలన**

ప్రస్తుతం కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్–1998 నిబంధనల ప్రకారం పింఛన్ చెల్లిస్తున్నట్లు సీఎంపీఎఫ్ తెలిపింది. పింఛన్ పెంపునకు సంబంధించి పింఛన్ ఫండ్‌లో అందుబాటులో ఉన్న నిధులు, యాక్చురియల్ నివేదికను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం పింఛన్ పునఃసమీక్షకు అనుమతి ఇవ్వలేదని, అయితే ఈ అంశాన్ని సలహా మండలి స్థాయిలో పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది.

**41,990 మంది పింఛన్‌దారుల కేసులపై చర్యలు**

సుమారు 41,990 మంది పింఛన్‌దారులకు సంబంధించిన సవరించిన పింఛన్, బకాయిల చెల్లింపు అంశాలపై అవసరమైన చర్యలు రికార్డులు, అర్హత ఆధారంగా చేపడుతున్నట్లు సీఎంపీఎఫ్ తెలిపింది. నిబంధనల ప్రకారం అర్హులైన పింఛన్‌దారులకు చెల్లించాల్సిన పింఛన్‌ను నిర్ధారిస్తున్నట్లు తెలిపింది. 14,188 కుటుంబ పింఛన్ కేసులు.. 7,580 మందికి చెల్లింపులు కుటుంబ పింఛన్‌కు సంబంధించి మహాసంఘం ప్రస్తావించిన 14,188 కేసుల్లో సుమారు 7,580 మంది అర్హులైన ఆధారితులకు ఇప్పటికే చెల్లింపులు చేసినట్లు సంస్థ వెల్లడించింది. మిగిలిన అర్హులైన కేసుల్లో అవసరమైన పత్రాలు, విధివిధానాలు పూర్తి చేసిన మేరకు నిబంధనల ప్రకారం పరిష్కరిస్తున్నట్లు తెలిపింది. ముఖ్యంగా వితంతువులు, ఇతర అర్హులైన ఆధారితుల కుటుంబ పింఛన్ కేసులకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. జీవన ధ్రువీకరణ పత్రం, అర్హత, ఆధార్, బ్యాంకు వివరాలు తదితర అవసరమైన పత్రాలు పూర్తయిన తర్వాత పింఛన్ చెల్లింపులు నిర్ధారిస్తున్నట్లు తెలిపింది .




**పింఛన్ ఫండ్ పునర్విలువపై నిబంధనల ప్రకారం నిర్ణయం**

సీఎంపీఎస్–1998లోని 22వ నిబంధన ప్రకారం పింఛన్ నిధి మూల్యాంకనం, పునర్విలువ ప్రక్రియ కొనసాగుతుందని సంస్థ తెలిపింది. పింఛన్ ఫండ్ ఆర్థిక పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది.

**రూ.47,961 కోట్ల యాక్చురియల్ లోటుపై పరిశీలన**

2022 యాక్చురియల్ వాల్యుయేషన్‌లో పేర్కొన్న రూ.47,961 కోట్ల యాక్చురియల్ లోటు అంశాన్ని సంబంధిత రికార్డులు, నివేదికల ఆధారంగా పరిశీలించినట్లు సీఎంపీఎఫ్ తెలిపింది. పెన్షన్ ఫండ్ ఆస్తులు, బాధ్యతలు, వాల్యుయేషన్‌కు సంబంధించిన ఇతర వివరాలను నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకుంటున్నట్లు పేర్కొంది.

**భవిష్యత్‌లో పింఛన్ పునఃసమీక్షకు అవకాశం**

పింఛన్ పునఃసమీక్ష అంశం ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు పింఛన్ ఫండ్ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా సమర్థ స్థాయిలో పరిశీలించాల్సి ఉంటుందని సంస్థ తెలిపింది. భవిష్యత్‌లో ఈ అంశంపై సమర్థ అధికారి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది.

**పెండింగ్ పింఛన్ కేసుల పరిష్కారానికి చర్యలు**

పెండింగ్‌లో ఉన్న పింఛన్ కేసులను పరిష్కరించేందుకు అవసరమైన పత్రాలు, నిర్దేశిత విధివిధానాలు పూర్తయిన తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నట్లు సీఎంపీఎఫ్ వెల్లడించింది. పింఛన దారులు, కుటుంబ పింఛన్‌దారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేసుల స్థితిని ఆన్‌లైన్‌లో తెలుసుకునే అవకాశం, ట్రాకింగ్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.



**సీ-కేర్స్ పోర్టల్‌తో ఆన్‌లైన్‌లో అన్ని కేసుల వివరాలు**

పింఛన్ సేవలను మరింత సులభతరం, పారదర్శకంగా మార్చేందుకు ఆన్‌లైన్ విధానాన్ని విస్తరిస్తున్నట్లు సీఎంపీఎఫ్ తెలిపింది. సీ-కేర్స్ పోర్టల్ ద్వారా పింఛన్‌దారులు తమ కేసు స్థితి, పురోగతిని ఆన్‌లైన్‌లో తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది. కేసు పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు ట్రాక్ చేసుకునే విధంగా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించింది.

**హెల్ప్‌లైన్, సహాయ కేంద్రాలపై దృష్టి**

పింఛన్‌దారులు, కుటుంబ పింఛన్‌దారుల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అందుబాటులో ఉన్న ఫిర్యాదు, సహాయ మార్గాలను వినియోగించుకునే అవకాశం ఉందని సంస్థ తెలిపింది. పింఛన్ కేసులకు అవసరమైన మార్గదర్శకాలు, సహాయం అందించడంతో పాటు ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేందుకు వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొంది.

**వితంతు, కుటుంబ పింఛన్ కేసులకు ప్రత్యేక ప్రాధాన్యం**

వితంతువులు, ఇతర ఆధారితుల కుటుంబ పింఛన్ కేసుల్లో ప్రత్యేక సున్నితత్వంతో నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నట్లు సీఎంపీఎఫ్ తెలిపింది. అవసరమైన పత్రాలు, అర్హతలు పూర్తయిన వెంటనే పింఛన్ చెల్లింపుల ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొంది.

**మహాసంఘంతో నిరంతరం చర్చలు**

పింఛన్‌దారులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వారి ప్రతినిధులతో అవసరమైన మేరకు సమావేశాలు నిర్వహిస్తూ చర్చలు, అభిప్రాయ వినిమయం కొనసాగిస్తామని పింఛన్‌దారుల సమస్యలు, సూచనలను నిబంధనల మేరకు పరిశీలిస్తామని సీఎంపీఎఫ్ స్పష్టం చేసింది.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ సాధనలో కీలక పాత్ర.. కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 27 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా సమీకృత కార్యాలయ భవన సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మట్, ఎం.డేవిడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడిగా ఆయన సేవలు గుర్తుండిపోతా యన్నారు. బాపూజీ ఆశయాలు, సేవా స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆయన చూపిన మార్గంలో ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ నదీమ్, సీపీవో గురువయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, బీసీ సంఘం, పద్మశాలి సంఘం నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

**డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పిలుపు**



ఖానాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియలో అవకత వకలు జరిగాయనే ఆరోపణలకు నిరసనగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చే యాలని ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యు లు వెడమబొజ్జు పటేల్ తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని నియోజకవర్గలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నా యకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## డబల్ బెడ్రూమ్ ఇళ్లకు లక్కీడ్రాతో మోక్షం

**మంచిర్యాలరూరల్ సెప్టెంబర్27(ప్రజాజ్యోతి)** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడక గదుల ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సోమవారం నిర్వహించనున్నట్లు మంచిర్యాల మండల తహసీల్దార్ రఫతుల్లా హుస్సేన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 28న ఉదయం 10గంటల 30 నిముషాలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో లక్కీ డ్రా పద్ధతిలో లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈప్రక్రియలో లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లకు సంబంధించి బ్లాక్, ఫ్లోర్‌లను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలకు,అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో అర్హులకు ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**--ఆధార్ కార్డు తప్పనిసరి**

లక్కీ డ్రా కార్యక్రమానికి అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని తహసీల్దార్ స్పష్టం చేశారు. ఇతరులకు అనుమతి ఉండదని, కార్యక్రమానికి హాజరయ్యే లబ్ధిదారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు.

**--అనర్హులపై చర్యలు**

ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హత లేని వారికి ఇళ్లు కేటాయించినట్లు లబ్ధిదారుల నుంచి రాతపూర్వక ఫిర్యాదులు అందితే సమగ్ర విచారణ చేపడతామని రఫతుల్లా తెలిపారు. విచారణలో అనర్హులకు ఇళ్లు కేటాయించినట్లు తేలితే సంబంధిత కేటాయింపులను రద్దు చేయడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుపై ఎవరికైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకురావాలని సూచించారు. అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగేలా లక్కీ డ్రా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తహసీల్దార్ వెల్లడించారు.

# డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీపై నిర్లక్ష్యం ఎందుకు?



**335 మంది అర్హులకు వెంటనే ఇళ్లు కేటాయించాలి**

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు**

**మంచిర్యాల, 27, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇళ్ల పంపిణీ విషయంలో స్పష్టత లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన 335 మంది అర్హులకు ఇళ్లను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల లోని తన నివాసంలో ఆదివారం పత్రికా విలేఖరుల సమావేశం లో మాట్లాడారు . దాదాపు 80 శాతం పనులు పూర్తయి సిద్ధంగా ఉన్న డబల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. పేదలు ఎన్నో ఆశలతో ఇళ్ల కోసం ఎదురుచూస్తుంటే ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను పక్కనపెట్టి కొత్త జాబితాల పేరుతో వ్యవహారం నడిపిస్తున్నారని దివాకర్‌రావు ఆరోపించారు. కొత్త జాబితాల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారుల పేర్లు తొలగిస్తారన్న భయంతో వారు తమ సమస్యను బహిరంగంగా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఈ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని దివాకర్‌రావు విమర్శించారు. గతంలో ఎంపిక చేసిన జాబితాను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హతలను మరోసారి ధృవీకరించవచ్చని, అనర్హులను తొలగించి నిజమైన అర్హులకు ఇళ్లు కేటాయించడంలో అభ్యంతరం లేదన్నారు. అయితే అర్హులైన పేదలకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. డబల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కూడా వేగవంతం చేసి అర్హులైన పేదలకు ఇళ్లు అందించాలని ఆయన కోరారు. ఇళ్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల సహనాన్ని పరీక్షించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలని, అర్హులకు ఇళ్లు అందించడంలో ప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యపై ఆందోళనలు, నిరసనలు చేపడతామని నడిపెల్లి దివాకర్‌రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో గాదె సత్యం ,కార్పొరేటర్లు శ్రీనివాస్, సత్తయ్య, నాయకులు రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగాప్లా నెట్ ఎన్ ఐ ఓ ఎస్ పరీక్షలు





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం ప్లానెట్ ఎన్ ఐ ఓఎస్ పరీక్షలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగాయి. ఆదిలాబాద్ జిల్లాలోని 20 మండలాలలోని 473 గ్రామ పంచాయతీ పరిధిలో ని 16,529 మంది నిరక్ష రా స్యులకు ఆదివారం వయో వృద్ధులకు పరీక్ష రాయడాని కి 490 పరీక్ష కేంద్రాలలో 14 361 వయోవృద్ధులు పరీక్ష లు రాశారు. ఇందులో 310 పురుషులు, 14051 స్వ యం సహాయక సంఘ సభ్యులు పరీక్షలు రాశారు. జిల్లా మొత్తం,86.88 హాజరు నమోదైంది. ముఖ్యంగా ఈ పరీక్షను పునాది అక్షరా స్యత సంఖ్య అంచనా పరీక్ష అంటారు. ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశ్యం ఉల్లాస్ నవ భారత సాక్షరత కార్యక్రమం వయోజనులకు, అక్షరం రా ని వారికి ప్రాథమిక పఠనం, గణిత సంఖ్య నైపుణ్యాలను పరీక్షించి ద్రవీకరించడానికి ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష రాయడానికి 15 సంవత్సరాలు నుంచి వయసుతో నిమిత్తం లేకుండా పరీక్ష రాయడానికి నిరక్షరాస్యులు, వయోజనులు అర్హులుగా పరిగణిస్తారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఏనుగు శ్రీని వాసరెడ్డి ఉట్నూరు మండ లంలోని హస్నాపూర్ దంతన్ పల్లి గ్రామంలోని అమ్మ కు అక్షరమాల స్వయం సహాయక సంఘ సభ్యులు వయోజనులు నిరక్షరాస్య లు రాస్తున్న పరీక్షా కేంద్రా న్ని పరిశీలించి పరిక్ష రాసే వి ధానాన్ని వారితో అడిగి తె లుసుకున్నారు. ఈ పరీక్ష ఉద్దేశాన్ని వివరించారు. అదిలాబాద్ ఎస్సీ కార్పొరేష న్ అసిస్టెంట్ డైరెక్టర్ మ నో హర్ రావు భోరోజ్ మండ లంలోని గిమ్మ గ్రామపంచా యతీలో అమ్మకు అక్షరమా ల పరీక్ష కేంద్రాన్ని పరిశీలిం చారు. పరీక్షలు రాస్తున్న వి ధానాన్ని ప్రత్యక్షంగా చూసి పరీక్షా నిర్వహణ వల్ల నిరక్ష రాస్యులైన వయోవృద్ధులకు విద్య వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. జిల్లాలోని 20 మండలాలలో పరీక్షలు విజయవంతం చేయడంలో ఆదిలాబాద్ డి ఆర్ డి ఓ ర వీందర్ రాథోడ్ తెలంగాణ రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఏ నుగు శ్రీనివా స్ రెడ్డి, ఏపిడి గోవిందరావు, వయోజన విద్యా సపోర్టింగ్ స్టాఫ్ నాగుల అశోక్, డి ఆర్ డి ఓ కార్యాలయంలోని అ డిషనల్ డి ఆర్ డి ఓ గోవిం దరా వు డి ఆర్ డి ఏ సెర్ప్ ఉల్లాస్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ డిపిఎం హేమలత, సెర్ప్ డి పిఎమ్స్ రమాకాంత్, సాయి ప్రసాద్, వక్కుల జ్ఞాను, శో భారాణి, మల్లేష్, షేషే రావు ఏపీఎం బొజ్జా సంతోష్ కు మార్, పరీక్షల నిర్వహణ కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలను క్షేత్రస్థాయిలో నిర్వహించడంలో అన్ని మండలాల ఏపీఎంలు సీసీలు వివో ఏలు డి ఆర్ డి ఏ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లు అడ్మిన్ అసి స్టెం ట్లు జాబ్ సిబ్బంది, డి ఈ ఓ లు కార్యాలయ సిబ్బంది త దితరులు కలిసి పరీక్షలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేశారు.

# మంత్రి ఇలాకాలో నిరుపేద మహిళ మృతదేహం తరలింపునకు వైకుంఠ రథం నిరాకరణ

**ఈ నిర్ణయం మున్సిపల్ కమిషనర్‌దా..? సంబంధిత అధికారులదా..?**

**ఘటనపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం**

**చెన్నూరు, 27,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు ప్రాంతంలో నిరుపేద కుటుంబానికి ఎదురైన ఓ ఘటన చర్చనీయాంశంగా మారింది. అనారోగ్యంతో మృతి చెందిన ఓ మహిళ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం తరలించేందుకు వైకుంఠ రథం అందించాలని కుటుంబ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరినప్పటికీ, రథం పంపేందుకు నిరాకరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ నిర్ణయం ఎవరి ఆదేశాలతో జరిగింది..? మున్సిపల్ కమిషనర్ స్థాయిలో తీసుకున్న నిర్ణయమా..? లేక సంబంధిత మున్సిపల్ అధికారుల నిర్ణయమా..? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. మంచిర్యాల జిల్లా భీమారం గ్రామానికి చెందిన చెన్నూరి పుష్ప అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలోని వైకుంఠధామం ప్రస్తుతం నిరుపయోగంగా ఉండటంతో గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతానికి మృతదేహాలను తరలించి అక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పుష్ప మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబ సభ్యులకు సరైన సంఖ్యలో వ్యక్తులు అందుబాటులో లేకపోవడంతో చెన్నూరు మున్సిపల్ అధికారులను సంప్రదించి వైకుంఠ రథాన్ని పంపించాలని కోరినట్లు సమాచారం. భీమారం గ్రామం చెన్నూరు పట్టణానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ వైకుంఠ రథం పంపేందుకు అనుమతి లభించలేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

**మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం**

మృతదేహాన్ని అంత్యక్రియల కోసం తరలించడంలో కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రజా సేవకు సంబంధించిన వాహనాలను అత్యవసర పరిస్థితుల్లో ఎలా వినియోగించాలనే విషయంలో స్పష్టమైన విధానం ఉండాలని వారు కోరుతున్నారు.

**భీమారంలో వైకుంఠధామం ఏర్పాటు చేయాలి...**

భీమారం గ్రామంలో అన్ని వసతులతో కూడిన వైకుంఠధామాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అప్పటివరకు అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని చెన్నూరు మున్సిపాలిటీ వైకుంఠ రథాన్ని భీమారం గ్రామానికి పంపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యపై మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

**అనుమతులు లేని నిర్మాణాలపై కూడా దృష్టి సారించాలి...**

ఇదిలా ఉండగా చెన్నూరు మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. లే-అవుట్ అనుమతులు లేని భూముల్లో భవనాల నిర్మాణం, హైవేకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తున్న వ్యవహారాలపై నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



చేస్తున్నారు.

**కమిషనర్ వివరణ ఇస్తారా..?**

వైకుంఠ రథం పంపించకపోవడానికి అసలు కారణం ఏమిటి..? ఈ నిర్ణయం ఎవరి స్థాయిలో తీసుకున్నారు..? అనే విషయాలపై స్పష్టత కోసం చెన్నూరు మున్సిపల్ కమిషనర్‌ను చరవాణి ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదని సమాచారం. దీంతో ఈ ఘటనపై కమిషనర్ ఎలా స్పందిస్తారు..? ఏ విధమైన వివరణ ఇస్తారు..? అనేది వేచి చూడాల్సి ఉంది. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పట్ల స్థానికంగా చర్చ జరుగుతోంది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి, సంబంధిత ఉన్నతాధికారులు ఈ అంశాన్ని పరిశీలించి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణలో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**జయంతి వేడుకల్లో ఏఎంసి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)** నిజాంకు వ్యతిరేకంగా తె లంగాణ స్వరాష్ట్రం కోసంపో రాడిన ఏకైక వ్యక్తి కొండా ల క్ష్మణ్ బాపూజీ అని, స్వ రా ష్ట్రం కోసం పరితపించిన తె లంగాణ వాది, నిబద్ధ త క లిగిన రాజకీయవేత్త, స్వా తంత్ర్య సమరయోధు లు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి కొని యాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జ యంతి వేడుకలు వెనుక బ డిన తరగతుల అభివృద్ధి శాఖ, ఆదిలాబాద్ జిల్లా ఆ ధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ని గాంధీ పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్ర మానికి ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పా యల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్మ న్ బండారి అనూష సతీష్ లతో కలిసి ఆదిలాబాద్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని బా పూజీ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ అధి కారి సోనియా, బీసీ సంఘం అధ్యక్షులు చిక్కాల దత్తు, మంచికట్ల ఆశమ్మ, పలువురు పద్మశాలి సంఘం నేత లు తదితరులు పాల్గొన్నా రు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కా వాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొ నియాడారు. క్విట్ ఇండి యా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్య మంలో బాపూజీ పాత్ర మరు వలేనిదని అన్నారు. స్వ రాష్ట్రం కోసం పదవులు, ఆ స్తులతో పాటు సర్వస్వం త్యాగం చేసిన తెలంగాణ బాపూజీ గా కొండా లక్ష్మణ్ ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిపోతారని అన్నా రు. ఆయన ఆశయ సాధన కు తెలంగాణ ప్రజా ప్రభు త్వం కట్టుబడి ఉందని తెలి పారు.

## అక్షరాలు నేర్చుకున్న మహిళా సంఘాల సభ్యులు



**నేరడిగొండ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో నిర్వహించిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు నెల రోజుల పాటు నిర్వహించిన ఈ అక్షరాభ్యాస శిక్షణ ఆదివారంతో పూర్తయింది. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగింపు పరీక్షలలో పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొని అక్షరాలను స్పష్టంగా రాయడమే కాకుండా, ధారాళంగా చదివి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న మాట్లాడుతూ.. మహిళా సంఘ సభ్యులకు చదువు ఎంతో కీలకమని, అక్షరాస్యతతో సమాజంలో ఎంతో పురోగతి సాధించవచ్చని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఎంతో ఓపికతో మహిళలకు అక్షరాలు నేర్పించి, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన బోధకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీసీ కవిత, లక్ష్మణ్, లస్మన్నలతో పాటు వివో లు ఆత్రం నీలా, కీర్తి గౌడ్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3వ తేదీన కద్తాల్ అయ్యప్ప ఆలయంలో గురుస్వాముల సమ్మేళనం

**సోన్, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**మండలంలోని కద్తాల్ గ్రామంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో అక్టోబర్ 3న గురుస్వాముల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు శ్రీ ధర్మశాస్త్ర సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమ్మేళనానికి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన లక్ష్మీ గణపతి ఉపాసకులు సుబ్బారావు శర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారని, కద్తాల్ అయ్యప్ప ఆలయ గురుస్వామి నర్సారెడ్డి, నిర్మల్ హరిహర క్షేత్ర అయ్యప్ప ఆలయ గురుస్వామి పి.ఎన్. మూర్తి, సీనియర్ గురుస్వామి చెనిగారపు చిన్నయ్య పాల్గొంటారని వివరించారు. రాబోయే అయ్యప్ప దీక్షల్లో పాటించాల్సిన నియమ నిష్టలు, పడిపూజల నిర్వహణ, దీక్షల్లో గురుస్వాముల పాత్రతో పాటు పలు ఆధ్యాత్మిక అంశాలపై సమ్మేళనంలో చర్చించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అయ్యప్ప దీక్ష చేపట్టే స్వాములకు మార్గదర్శకంగా నిలిచే ఈ సమ్మేళనానికి స్వాములు, గురుస్వాములు, మాలధారణ వేయనున్న స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీ ధర్మశాస్త్ర సేవా ట్రస్ట్ సభ్యులు కోరారు.

## సోన్ లో ఘనంగా సిఎస్ఐ 80 వసంతాల ఆవిర్భావ మహోత్సవ వేడుకలు



**సోన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** సోన్ మండల కేంద్రంలో గల సిఎస్ఐ చర్చిలో సి.ఎస్.ఐ చర్చి 80 వసంతాల ఆవిర్భావ మహోత్సవ వేడుకలను స్థానిక గురువులు రెవరెండ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి పిఏసిఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, సోన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొయినుద్దీన్ హాజరయ్యారు. వారు చర్చి ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. వారు క్రైస్తవ సోదరులకు సీఎస్ఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక గురువులు రెవరెండ్ కిరణ్ కుమార్ అతిథులను సన్మానించారు. అనంతరం క్రైస్తవ సోదరీ సోదరీమణులు చర్చిలో గీతాలాపనలు చేస్తూ, పాటలు పాడుతూ ఆరాధనలో పాల్గొన్నారు. అనంతరం దూదిగం పాస్టరేట్ ఇన్చార్జి గురువులు రెవరెండ్ కమలాకర్ సిఎస్ఐ చరిత్రను బోధిస్తూ వాక్యోపదేశం చేశారు. చర్చిలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం క్రైస్తవ సంఘస్తులు పాస్టర్లను సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రేమ విందు ఏర్పాటు సహా పంక్తిభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాల్ సువర్ణరాజ్, కొరటికల్ పాస్టర్ రెవరెండ్ డి. సోలమోన్ రాజ్, సోన్ క్రైస్తవ సంఘస్తులు, మాదాపూర్, మాదాపూర్ కాలనీ, కొరటికల్ క్రైస్తవ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి నిజమైన జాతిపిత ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రానికి నిజ మైన జాతిపిత ఆచార్య కొం డా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఆచార్య కొండాల క్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా బాపూజీ విగ్రహానికి ఘనమైన నివాళులర్పిస్తూ బిసి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనపాల్గొని మాట్లాడారు. ఉమ్మడి అదిలాబాద్ జి ల్లాలో కొండా లక్ష్మణ్ బాపూ జీ జన్మించడం అందరి అదృష్టం గర్వకారణం అన్నారు.బడుగు బలహీన వర్గాల నుండి అంచలంచలుగా ఎదిగి నిజాం రజాకారులపై పోరాటం చేసి, అనంతరం తొలిదశ, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మొట్ట మొదటిసారి తన మంత్రి పదవినీ త్యాగం చే సిన గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు.తెలంగాణ ఉద్యమ సమయంలో హైద రాబాదులోని జలదృశ్యంలో తన ఇంటిని ఆఫీసుకు కేటాయించిన నిబద్ధతగల నాయకులు అని అన్నారు.97 సంవత్సరాల వయసులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీక్ష చేపట్టి తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పోరాటం చేసిన ఉద్యమకారుడు అని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలంగాణ వస్తే మొదటి ముఖ్యమంత్రిగా కొండ లక్ష్మణ్ బాపూజీనే చేయాలని ఎన్నోసార్లు ప్రతిపాదనలు చేశారని గుర్తు చేశారు.నీతి నిజాయితీకి నిబద్ధతకు నైతిక




విలువలకు కట్టుబడిన కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం, ఆయన కలలుగన్న సమాజం కోసం ఎమ్మార్పీ ఎస్ ప్రయాణం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగతో పాటు వేణు మాదిగ, భూమన్న, పోచన్న, నాందే వ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన బోథ్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా షేక్ కలీం


**ఇచ్చోడ, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)** హైదరాబాదులో జరిగినటి ఆర్ఎస్ పార్టీ ముఖ్య సమా వేశంలో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ని ఇస్లాంపూర్ కాలనీకి చెందిన షేక్ ఖలీంను బోథ్ ని యోజకవర్గ సోషల్ మీడి యా కన్వీనర్ గా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవితక్క నియమించారు.ఈ సందర్భంగా షేక్ ఖలీం చరవాణి ద్వార మాట్లా డుతూ తెలంగాణ రక్షణ సే న పార్టీ అధ్యక్షురాలు కవిత క్క ,జిల్లా అధ్యక్షులు రాథోడ్ బాపురావు తన సేవలను గుర్తించి యువ నాయకత్వా నికి మొదటి ప్రాధాన్యత నిస్తూతనను బోథ్ నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించడం చాలా అదృష్టంగా భావిస్తున్నా నని, ఈ నియామకం తనపై బాధ్యతను మరింత పెంచిందని, పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీని రాష్ట్ర అధ్య క్షురాలు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు ఇంకా ప్రజల్లో కి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ,



గుడిహత్నూర్,సిరికొండ, బజారత్నూర్, తలమడుగు మండలాల కన్వీనర్లు, షేక్ బిలాల్, గజానంద్,సతీష్, జ్ఞానేశ్వర్, నాయకులు మారుతి పటేల్, ఫరీద్, ఎస్కే మహమ్మద్, ఎండి ఆసిఫ్ ఖాన్, షేక్ అస్లాం, ఆరెపల్లి విజయ్, రవి పెందూర్ ప్ర భాకర్, పెద్ద రవి,తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కి కంది శ్రీనివాస రెడ్డి నివాళి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి)**ప్రత్యేక తెలంగాణ ఉద్యమా లలో తనదైన శైలిలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి గుర్తు చేశారు. ఆదివారం పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూ జీ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకలకు ఆయన పార్టీ శ్రేణులు పద్మశాలి సంఘ ప్రతినిధులతో కలిసి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమనేతగా, ఎమ్మెల్యేగా ,మంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు చెందినవాడు కావడం మన గర్వించదగ్గ విషయ మన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలకను గుణంగా నడుచుకోవాలని, భవిష్యత్ తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు సు ధాకర్




గౌడ్, నాయకులు బోనగిరి సంతన్న,మినుకు నారాయణ్ రెడ్డి, చిల్కూరి సతీష్, దర్శనాల అశోక్, సాహెబ్ రావు, ఎం. ఏ షకీల్ మహమ్మద్ రఫీక్, అరికిల్ల అర విండ్, మహమూద్ పద్మ శాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల అడవిలో జంతువుల కంటే దారుణంగా చెంచుల బతుకులు

**ఐదో షెడ్యూల్ అమలులో ఉన్న చట్టాలను కాల రాస్తున్న అటవిశాఖ అధికారులు**

**చెంచుల అస్తిత్వం కోసం పోరాటం చేస్తాం తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్**

**వర్కింగ్ ప్రెసిడెంట్ పుర్క బాపూరావు సెప్టెంబర్ 30 న మన్ననూరు ఐటిడిఏ ముట్టడి**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27,( ప్రజా జ్యోతి)** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తీర్మానంలో భాగంగా రాష్ట్రవ్యాప్త ఐటిడిఎ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దానిలో భాగంగా సెప్టెంబర్ 7 ఏటూరు నాగారం( ఉమ్మడి వరంగల్ ) సెప్టెంబర్ 16 ఉట్నూరు (ఉమ్మడి అదిలాబాద్ ) సెప్టెంబర్ 21 భద్రాచలం ( ఉమ్మడి ఖమ్మం ) జిల్లాలోని ఐటిడీల ముట్టడిలను విజ యవంతం చేసిన అనంత రం సెప్టెంబర్ 30న మన్న నూరు ఐటిడిఏ ముట్టడి కార్యక్రమంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కు మార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూరక బాబురావు అదిలాబాద్ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పెందూరు దాదిరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనం వరప్రసాద్ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబోయిన లక్ష్మణరావు, తదితర ఆదివాసి విద్యార్థులు చెంచు పెంటలలో గత రెండురో జులుగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 సంవత్సరాల అయిన పార్టీలు మారుతున్నాయి తప్ప ఆదివాసుల బతు కులు మారటంలేదని, ఐదో షెడ్యూల్ ప్రాంత హక్కులు పీసా చట్టం 1/70 చట్టం కాలరాయ బడుతుందని అన్నారు. చెంచు పెంటలలో దుర్భర జీవనం 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ ఉండటం ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవలసిన విషయం అన్నారు. ఒక మనిషి కి కావలసిన ప్రాథమిక అవసరాలు కనీస కూడు, గుడ్డ, విద్యుత్తు, రోడ్డు సౌకర్యం అంగన్వాడి, పాఠశాల వైద్యం నేటికీ చెంచు పెంటలలో లేకపోవడం దారుణమని అన్నారు. ఈ అభివృద్ధిని అటవీశాఖ ఘోరంగా విస్మరిస్తుందని, భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో రాష్ట్రపతి గెజిట్ ప్రత్యేక షెడ్యూల్ గ్రామాలుగా ఉన్న చెంచు పెంటలలో అటవీశాఖ చట్ట ఉల్లంఘనకు పాల్పడి అడవికి దూరం చేస్తుందని అన్నారు. చెంచు పెంటలకు వెళ్లకుండా గేట్లు బిగించారని అన్నారు. ఆదివాసీలు పుట్టిన నెలలో ఆది వాసీలకు ఆంక్షలు పెట్టి కనీసం మనుషుల్లా కూడ చూ డటం లేదు అన్నారు. భార త రాజ్యాంగం ఇక్కడ అమ లు లో ఉందా లేదా అర్థం కాలేదు అన్నారు. అటవీ శాఖ పూర్తిగా చట్ట ఉల్లంఘ న పాల్పడుతుందని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష చేసి ఆదివాసి చట్టాల ప్రకారం ప్రతి చెంచు గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. మన్ననూరు ఐటీ డీఏ ప్రత్యేకంగా సెంచుల అ భివృద్ధికున్న అధికారులు సెంచుల అభివృద్ధి గాలికి వదిలేసారని అన్నారు. చెంచు తెగ భారతదేశంలో ప్రి మిటేటివ్ ట్రైబల్ గ్రూప్ కింద గుర్తించబడిన తెగ కేంద్రం నుండి రాష్ట్రం నుండి ప్రత్యే క నిధి ఐటిడిఏ ద్వారా ఈ తెగకు ఖర్చు చేయాలి. అ యినప్పటికీ పిటిజి లకు కావలసిన అభివృద్ధి ఫలాలని కూడ దుర్వినియోగం చేస్తూ చెంచులను మోసం చేస్తున్నారని అన్నారు. ప్ర త్యేక పిటిజి పీఓ నిర్మాణం చేయాలి కానీ అది కూడా వి స్మరించారని అన్నారు. నిజాం కాలంలోనే కొమరంభీం పోరాటం తర్వాత షెడ్యూల్ ఏరియాలుగా ప్రత్యేక కలెక్టర్ చేత పరిపాలించబడిన చెంచులు నేడు ఈ తెలంగాణలో ఆగమైపోయారని అన్నారు. చెంచులకు అండగా రాష్ట్రంలో తుడుం దెబ్బ ఉంది అని, ఖచ్చితంగా చెంచు జాతి అస్తిత్వం కోసం పోరాటాలు చేయటంలో భాగంగా చలో మన్ననూరు ఆదివాసి మార్చ్, ముట్టడి కార్యక్రమం తుడుం దెబ్బ తీసుకుందని పేర్కొ న్నారు.

## రేపటి ధర్నాను విజయవంతం చేయండి

**--ఆదిలాబాద్ జిల్లా పీసీసీ మెంబర్ ఏలేటి అశ్విన్ రెడ్డి**



**నేరడిగొండ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై నిరసనగా ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా పీసీసీ సభ్యుడు ఏలేటి అశ్విన్ రెడ్డి తెలిపారు. ఓట్ల తొలగింపు అంశంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో పాటు కలెక్టర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని మండలాల కాంగ్రెస్ శ్రేణులు ఉదయం 10 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకోవాలని కోరారు.

## జాతీయ సార్వత్రిక విద్యాలయం ఆధ్వర్యంలో అక్షరాస్యత పరీక్ష



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** మండలంలోని చామనపల్లి గ్రామంలో జాతీయ సార్వత్రిక విద్యాలయం ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉల్లాస్ అక్షరాస్యత పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షకు 43 మంది అభ్యర్థులకు గాను 41 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు చదువుకొని అక్షరాస్యులుగా మారాలని గ్రామంలో ప్రతి ఒక్కరూ చదువుకొని ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్న, వివో ఏలు నవీన్, స్వప్న పాల్గొన్నారు.

# రిమ్స్ ఘటనలో స్టాఫ్ నర్స్ ప్రమీల పరిస్థితి విషమం

హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)** తన ప్రాణాలను పణంగా పెట్టి చిన్నారులను కాపాడి న నర్స్ పరిస్థితి విషమంగా మారింది. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఇటీవల జరిగిన పిల్లల వార్డులో జరిగిన అగ్ని ప్రమాదం లో వారిని కా పాడిన కీలకమైన వ్యక్తి స్టా ఫ్ నర్స్ ప్రమీల పరిస్థితి వి షమించడంతో ఆదివారం రాత్రి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో పొగలతో నిండి ఉన్న గదిలో పిల్లలందరిని కాపాడుతూ సాసోపేతంగా విధులు నిర్వహించినటువం టి స్టాఫ్ నర్స్ గత వారం రోజులుగా ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. దీంతో ఊపిరితిత్తుల్లో వాటర్ నిల్వ కావడం కెమికల్స్ తో ఇన్ఫెక్ష న్ కావడం లివర్ పై ప్రభావం పడటంతో పరిస్థితి విష మించింది. దీంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వీరికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రమీలను పరామర్శించి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. నిమ్స్ డైరెక్టర్ తో ఆరోగ్య శాఖ మంత్రితో ఫోన్ కాల్‌లో మాట్లాడించి మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. ఇందులో దళిత్ శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ అగ్గి మల్ల గణేష్, రిమ్స్ డైరెక్టర్ తో డిఎం హెచ్ఓ ఉన్నతాధి కారులతోనూ మాట్లాడించి మెరుగైన చికిత్సలు అందించాలని కోరారు.

## భారత రైల్వేలో కొత్త శకం

భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ) ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే కార్యకలాపాల్లో డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీ వాడకానికి ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టింది. సాంప్రదాయ డీజిల్ ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం డ్రైవింగ్ పవర్ కార్స్ (ఇంజ) ఇంజిన్లను డీజిల్-ప్లస్-ఎల్ఎన్‌జీ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. సబర్మతి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ డిపోలో 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల రెండు డీపీసీలను ఈ కొత్త విధానానికి మార్చారు. ఈ టెక్నాలజీ పనితీరును నిర్ధారించుకునేందుకు, మార్పిడి చేసిన రెండు డీపీసీలపై 2,000 కిలోమీటర్లకు పైగా ఫీల్డ్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తి చేశారు.